# అసిధార

రచన: పేరి వెంకటరమణారావు, బి. ఎస్‌సి.

ఆనాడు ఆదివారం. మానవుని అజ్ఞానాంధకారమువలె మేఘములు నలుమూలలా నిర్మల నీలాకాశంపై దోబూచులాడుతున్నాయి. పశ్చాత్తప్తుని అశ్రుకణములవలె వర్షపు తుప్పర సన్నగా పడుతోంది. వర్షం రాకుండా గాలి ఝోరున వీస్తోంది. పగలు పదకొండు గంటలైనా యిప్పుడే తెల్లారినట్లుంది. కాలేజీలో నిశ్శబ్దం తాండవిస్తోంది. కెమిస్ట్రీ లేబరేటరీ ద్వారంవద్ద కునుకుపాట్లు పడుతున్న వీరయ్య గాలి తాకిడికి ఉలిక్కిపడి లేచాడు.

వీరయ్య కాలేజీ లేబరేటరీలో బంట్రోతు; నాలుగేండ్లనుండి నమ్మకంగా పనిచేస్తున్నాడు. మిగిలిన బంట్రోతులకంటె భిన్న పంథాలో సంచరించేవాడు. చదవడం, వ్రాయడం వచ్చినవాడవడంచేత కొంచెం తెలిసినవాడిలాగ కనిపిస్తాడు. అయినా తన మాటలలోను, ప్రవర్తనలోను ఆ విషయాన్ని యితరులకు ప్రకటించడాని కిష్టపడడు. మిలమిల మెరిసే ఆ కండ్లు వీరయ్య తెలివైనవాడని చెప్పక చెబుతాయి. ఎప్పుడూ యేదో పోగొట్టుకొని బాధపడుతున్నట్లుండేవాడు. చాలకాలంగా లేబరేటరీలో పనిచేస్తుండటంచేత అక్కడ అన్ని వస్తువుల గురించి తెలియడమేగాక వాటితో ప్రయోగాలు చేస్తుంటాడు. అప్పుడప్పుడు మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు ప్రయోగములు చేయుటకు సహాయం చేస్తుంటాడు.

కెమిస్ట్రీ ప్రొఫెసరుగారు క్రితం రోజు తాను ఆదివారంనాడు వస్తానని చెప్పడంచేత వీరయ్య తప్పనిసరిగా రావలసి వచ్చింది. ప్రొఫెసర్‌గారు చెప్పడం చెబుతారుగాని, రారని వాడికి తెలుసు.

ప్రొఫెసర్‌గారికొరకు చూచి, చూచి ఉబుసుపోకకు బీరువా తెరచి, దానిలోని మైక్రోస్కోపును తీసి టేబులుపై పెట్టాడు. ఈ రోజు మైక్రోస్కోపులో తాను స్వయంగా యేదో చూద్దామనుకొన్నాడు. ఒక కత్తిని తీసికొని దాని అంచును మైక్రాస్కోపులో పరీక్షగా చూచాడు.

...అంతే! ఒక్క పొలికేక పెట్టాడు. ఎవరో బలవంతంగా నెట్టినట్లు అక్కణ్ణించి త్రుళ్ళిపోయాడు. క్షణంలో శరీరం చెమటతో తడిసిపోయింది. కండ్లు వికృతరూపం దాల్చాయి. పెదవులు భయంతో వణుకుతున్నాయి.

వీరయ్య తన వశంలోనికి వస్తున్నకొద్దీ యేడుపు అంతలా వస్తోంది. మైక్రాస్కోపులో వాడు చూచిన కత్తి అంచు తిన్నగ లేదు. మెరక పల్లములుగల యేదో వస్తువును చూచినట్లు కనిపించింది. అసిధార యీవిధంగా ఉంటుందా?...కళ్ళనుండి నీరు ధారాపాతంగా కారుతోంది. వీరయ్య అక్కడే చతికిలబడి వెక్కివెక్కి యేడవడం ప్రారంభించాడు. వాని మనస్సు చాలా దూరంలో అతీతంగా మునిగి తేలుతోంది.

వాని కల్పనా నేత్రములు కృష్ణుణ్ణి చూస్తున్నాయి. కృష్ణుని చేతిలో కత్తి పూర్తిగ దిగబడి ఉంది. అక్కణ్ణించి రక్తం వెల్లువలా ప్రవహిస్తోంది. ఆ స్థితిలో కృష్ణుడు 'కత్తి అంచుయొక్క స్వరూపమును నీవు చూచావు కదూ!, అది తిన్నగా ఉందా?' అని నేరస్థుని

న్యాయాధికారి ప్రశ్నిస్తున్నట్లు ప్రశ్నిస్తున్నాడు.

* * *

వీరయ్య యిరవై సంవత్సరాల వెనక్కి తన జీవిత పుటలను తిరగ వేశాడు. అప్పుడు తాను పదునైదేండ్ల బాలుడు. ఆ లేతవయసులో చలాకీగా, దర్పంగా యేవిధమైన చీకూ చింతా లేకుండా తిరిగేవాడు. ప్రపంచమంతా అన్యాయాలతోను, అక్రమాలతోను నిండి ఉన్నప్పటికీ, తనవంటివాళ్ళు న్యాయంగా ఉండటం చేతనే యీ ప్రపంచం యింతవరకు నిలబడి ఉన్నదనుకొని గర్వపడే అమాయకపు రోజులవి.

అప్పుడువీరయ్య అప్పన్నగా అందరివద్ద గౌరవంగా చెలామణి అయేవాడు. అప్పన్నకు నిజమైన స్నేహితుడెవరని అడిగితే, కృష్ణుణ్ణి మొట్టమొదట పేర్కోవాలి. ఇరుగుపొరుగు వారవడం చేత యెప్పుడూ కలసిమెలసి ఉండేవారు. శరీరములు వేరైనా మనస్సులొక్కటేనని చూచిన వారందరు అనుకొనేవారు.

* * *

అది నవ వసంతములోని చైత్ర మాసం. చెట్లపై మామిడి గుత్తులు వ్రేలాడుతున్నాయి. లలితచిగురు జొంపములనారగించి తన కమనీయ కషాయ కంఠముతో కోయిల శ్రోతల నాహ్వానిస్తోంది. వీరయ్య, కృష్ణుడు తోటలోనికి వచ్చి సంచెడు కాయలు తెంపారు. కృష్ణుడు తన యింటి నుండి ఉప్పు కారం తెచ్చాడు. రసాల సాల విశాల ఛాయలలో ఒడలు మరచి, యిద్దరూ కాయలు కోసుకు తింటున్నారు.

తింటూ ఏదో లోకాభిరామాయణం మాట్లాడు కొంటున్నారు. కృష్ణుడు వీరయ్యకు కోపం తెప్పించి, హాస్యం చేయడానికి కత్తిని చూపించి "కత్తి అంచు యెప్పుడూ తిన్నగా ఉండదు. వంకరటింకరగా నీలాగే ఉంటుంది" అన్నాడు.

వీరయ్య కృష్ణుడిచేతిలోనికత్తిని కోపంతో లాక్కొని "మహా తెలిసినట్లు మాట్లాడుతున్నావు. కత్తిఅంచు యెలావుందో చెప్పు చేతనైతే" అని అడిగాడు.

"అది యెత్తు పల్లాలతో ఉంటుంది. అందు చేతనే మనం ఏదికోసినా వేగిరం తెగుతుంది. తిన్నగా ఉంటే బాగా తెగనేతెగదు. పెద్ద తెలిసినట్లు మాట్లాడు తున్నావు."

"ఏ వస్తువునైనా చూడని వాళ్ళే యీ విధంగా మాట్లాడుతారు. అసలు నువ్వు కత్తి యెలా వుంటుందో చూశావా?"

Tel : "FRACTIONAL" Phone : 4909

- SIMPLE CONSTRUCTION,
- RELIABLE OPERATION.
- SILENT RUNNING

SKM - Single Phase Motors.
SKP - Self Priming Centripetal Pumps.
SKM/SKP Unit Electric Pumping Sets.

EACH UNIT IS THOROUGHLY TESTED BEFORE DESPATCH.

FOR DETAILS
PLEASE CONTACT MANUFACTURERS :—

SREE KRISHNA FOUNDRY
PAPANAICKENPALAYAM
COIMBATORE - 1

"ఔనౌను, నువ్వుకత్తిని చూచి ఉండ వచ్చుగాని, దాని అంచును మాత్రం చూడలేదు."

ఈ విధంగా మాటలు పెరిగి పోయాయి. ఇద్దరూ ఆవేశంతో తమవాదమే నిజమని వాదిస్తూ, ఒకర్నొకరు ఆక్షేపించు కొంటు న్నారు. వీరయ్య వీరావేశం చెందాడు. ముఖం జేవురించింది; కళ్ళు యెర్రగా చింత నిప్పుల్లా తయారయాయి. ఏది చెయ్యడాని కైనా సిద్ధపడిపోయాడు. కత్తి అంచు తిన్నగా ఉంటుంది. ఇది నగ్నసత్యం. ఈసత్యాన్ని కూడా కృష్ణుడు అబద్ధంగా చెబుతున్నాడు. వీరయ్య తన్నుతాను మరచి పోయాడు. క్రోధంతో ఒక విధమైన ఆవేశంవచ్చి...

...కత్తి కృష్ణుడి ఛాతిలో దిగబడిపో యింది. కృష్ణుడు చావు కేకపెట్టి, భూమిపై బడి దొర్లుతున్నాడు. ఇప్పుడు తాను చేజే తులా చేసిందేమిటి?...హత్య!!......

కీచురాళ్ళ ధ్వని తప్ప అక్కడ యేవిధ మైన శబ్దమూ లేదు. వీరయ్య పొలంగట్ల వెంబడి పరిగెత్తుతున్నాడు. మనస్సు అంత కన్న వేగంగా ఎటో పరిగెత్తుతోంది. ఎంత సేపు పరిగెత్తాడో, ఎటు పరిగెత్తున్నాడో అంతా అగమ్యగోచరంగా ఉంది. ఎదురుగా పెద్ద చెరువు అదృష్టదేవతలా కన్పించింది. చెరువు గట్టుమీదకు వచ్చి తన ముఖంపై నున్న నెత్తురు కడుక్కున్నాడు. కాని మన స్సులోని భయాన్ని దేంతో కడుక్కొని, కప్పిపుచ్చుకో గలడు? ముఖమంతా వాడిపో యింది. నదీజలంలో కృష్ణుడు పడి ఉన్నట్లు, వాని నలువైపుల నుండి రక్తం ప్రవహిస్తు న్నట్లు తన మనో నేత్రములకు కనిపించింది. భయంతో అక్కణ్ణించి కూడా పరిగెత్తాడు...

...వీరయ్యగా పేరు మార్చుకొని, కాలే జీలో చేరి, నాలుగేండ్లనుండి పని చేస్తు న్నాడు. ఈ రోజు తాను కత్తి అంచుయొక్క నిజస్వరూపము చూచాడు...కృష్ణుని చూచా డు...వాని ఛాతిలో కత్తి దిగబడి ఉంది; వాడు బాధగా అరుస్తూ, నేలపైబడి దొర్లు తున్నాడు...

ఏడవగా, ఏడవగా వీరయ్య కన్నీరు, ఆరిపోయింది. ఇరవయ్యేళ్ళ క్రిందటి తన స్నేహితుడు కృష్ణునితో మాట్లాడు తున్నట్ల నిపించి, గజగజలాడి పోతూ తనలో తాను గొణుక్కుంటున్నాడు "నాకేమీ తెలియదు- నాకు జ్ఞానంలేదు - అహంకారంతో సత్య మేదో, దానిని తెలుసుకోవడం ఎంత కష్టమో తెలిసికోలేక పోయాను. సత్యము కొరకు మరియొకనితో కలహించుటకు బదులు సత్యము కొరకు తన ప్రాణములను బలియి చ్చుట ఉత్తమోత్తమము. నేను చాలా తప్పుచేశాను, కృష్ణా! చేయరానిఘోరాపరా ధం చేశాను. నేను సత్యంకొరకు ప్రాణం తీశాను. సత్యము కొరకు నీ ప్రాణముల తృణప్రాయముగ అర్పించిన నీవు మహనీ యుడవు. నావంటి సత్య, ధర్మ విరుద్ధులలో నొకడుగా ఉండి, నీ జీవితానికి కల్మషాన్ని పాదించుకోకుండా హాయిగా మరణించావు. ఈనాడు సంఘంలో నిజమైన సత్యాన్ని చెప్పడం "అసిధారా" వ్రతమనే సత్యాన్ని చాటి చెప్పావు..."

వీరయ్య శరీరం చెమటతో తడిసిపోయింది. మనిషి గజగజ వణుకుతున్నాడు. నాలుక తడి ఆరిపోయింది. వీరయ్య మంచి నీళ్ళకోసం వెదుకుతున్నాడు. ప్రయోగశాల బయట హోరునవర్షం పడుతోంది. ఉండుండి మెరు పులు మెరుస్తున్నాయి.